నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్

## నారాయణపేట

గురువారం 9 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 9, 2023

MAHABUBNAGAR NARAYANPET

పేజీలు : 12 PAGES




టంకరలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రచార ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు, ప్రజలు, మహిళలు

# పనిచేసే వారికి పట్టం కట్టాలి

- అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ సర్కారే..
- కేవలం పదేండ్లలోనే 60 ఏండ్ల ప్రగతి
- 22 రోజులు పనిచేస్తే.. 24 గంటలు అందుబాటులో ఉంటా..
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- హన్వాడ మండలంలో ప్రచారం
- బీఆర్ఎస్‌లో చేరిన 250 మంది బీజేపీ, కాంగ్రెస్ నేతలు

8

ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసే వారికే పట్టం కట్టాలని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. హన్వాడ మండలంలోని టంకర, గుడిమల్కాపురం, రాంనాయక్ తండాల్లో బుధవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో మహిళలు, స్థానికులు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ కార్యాలయంలో 250 మంది బీజేపీ, కాంగ్రెస్ నేతలతో పాటు టంకర గ్రామంలో పలువురు నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. సమైక్య పాలనలో 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని కేవలం పదేండ్లలోనే చేసి చూపించామన్నారు. ఎన్నికల్లో 22 రోజులు నా కోసం పనిచేస్తే 24 గంటలూ అందుబాటులో ఉంటానన్నారు. కాంగ్రెస్ నేతల మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. హస్తానికి ఓటు వేస్తే తీవ్రంగా నష్టపోతామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పథకాలు అమలవుతున్నాయన్నారు.

- మహబూబ్‌నగర్ అర్బన్/ హన్వాడ, నవంబర్ 8



జడ్చర్ల పట్టణంలోని బాబానగర్‌కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# కడుపులో పెట్టుకొని చూసుకుంటాం..

- బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి పరుగులు
- అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టో అమలు
- అర్హులకు రూ.400కే సిలిండర్
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

8

# నామినేషన్ల జోరు

- ఉమ్మడి జిల్లాలో ఆరో రోజు 43 దాఖలు
- అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో ఎమ్మెల్యేల నామినేషన్

IV

- కుట్రలకు తెరలేపుతున్న హస్తం పార్టీ నేతలు
- సాధ్యం కాని హామీలతో మోసం
- ప్రజలకు నేరుగా చేరుతున్న సంక్షేమ పథకాలు
- నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

8

# కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుడే..



ఆచార్యపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

- కొత్తకోట, మక్తల్, పేటలో ముస్లింలతో ఆత్మీయ సమ్మేళనం
- హాజరైన ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి



మక్తల్ పట్టణంలో నిర్వహించిన సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి మహమూద్ అలీ, చిత్రంలో ఎమ్మెల్యే చిట్టెం

# తల తెగిపడ్డా.. బీజేపీతో జతకట్టం

- రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న కమలం పార్టీ
- కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడతాం.. బీఆర్ఎస్‌ను నమ్మితే బాగుపడతాం
- హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

II

తల తెగిపడ్డా బీజేపీతో బీఆర్ఎస్ పార్టీ జత కట్టేది లేదని హోంశాఖ మంత్రి మహమూద్ అలీ స్పష్టం చేశారు. కొత్తకోట, నారాయణపేట, మక్తల్ పట్టణాల్లో ముస్లింలతో వేర్వేరుగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. కార్యక్రమాలకు దేవరకద్ర, నారాయణ పేట, మక్తల్ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో కలిసి మంత్రి మహమూద్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడతాం.. బీఆర్ఎస్‌ను నమ్మితే బాగుపడతామన్నారు.

- ఊట్కూరు/నారాయణపేట, నవంబర్ 8

# ప్రతిపక్షాలను బొందపెట్టాలి

- కాంగ్రెస్‌కు ఓటడిగే హక్కులేదు..
- వాళ్లకు అధికారమిస్తే సంక్షేమ పథకాలన్నీ బంద్
- ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి సహకరించాలి
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

8



ముత్యాలంపల్లి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి